RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 107 పేజీలు - 08 ఆదివారం 15 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

- కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 14:** దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ఢిల్లీలో కట్టెల పొయ్యిల వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కీలక ఉత్తర్వులు జారీ మిగతా2లో...

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

● మరోమారు గరిష్ట విద్యుత్ సరఫరా ● అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 14:** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ.ఉష్ణోగ్రతలు పెరగడం ,

మిగతా2లో...

## గ్రీన్‌కార్డు కోసం డ్రామా..

- 11 మంది ఇండియన్స్ అరెస్టు



**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 14:** అమెరికాలో గ్రీన్‌కార్డు పొందడం కోసం చోరీ నాటకాలు ఆడిన 11 మంది భారతీయులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. 'యూ వీసా' పొందడానికి తాము నేర బాధితులమని నమ్మించే

మిగతా2లో...

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి

అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**తొలి అక్షరం/గౌహతి,మార్చి 14 :** మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 మిగతా2లో...



## తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు

సామాజిక మాధ్యామాల్లో దుష్ప్రచారం

ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష

ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 14:** తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని

మిగతా2లో...

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం

కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 14:** గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ మిగతా2లో...



## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతులు పూజలు

- రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్
- కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

**తొలి అక్షరం/శ్రీశైలం,మార్చి 14:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మిగతా2లో...

## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

- డిజిటల్ ఎకానమీకి సాంకేతిక సహకారం
- మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 14 :** టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది.

మిగతా2లో...

## పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్

థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరజన మహిళలు

పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు



**తొలి అక్షరం/పాడేరు,మార్చి 14 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించా రు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో

మిగతా2లో...



## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 14:** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు

మిగతా2లో...

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

కరీంనగర్ మహాలక్ష్మి ఆలయం నుంచి కొండగట్టుకు

స్థానిక కార్పోరేటర్లతో కలిసి పదివేలమంది నడక

రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి

కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ



2లో

# పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో




గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా-మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలు బొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పు పట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమ వుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశంపైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడంతప్ప..వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు.

గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

**తొలి అక్షరం/కరీంనగర్,మార్చి 14:**కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కళ్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభమైందని ధ్వజమెత్తారు.

# టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)




టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# ఢిల్లీలో కట్టెల పొయ్యిలకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. గ్యాస్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా క్టటెల పొయ్యిల వాడకానికి అధికారికంగా అనుమతి నిచ్చింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో గతంలో క్టటెల పొయ్యిలు, బొగ్గు వాడకంపై కఠినమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం నెలకొన్న గ్యాస్ కొరత కారణంగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కేంద్రం, ఈ నిబంధనలను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎల్‌పీజీ లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వంట కోసం ఇబ్బంది పడకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గ్యాస్ సంక్షోభం నుంచి ఉపశమనం పొందే వరకు ఈ అనుమతి వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కట్టెల పొయ్యిలకు అనుమతి ఇచ్చినప్పటికీ, కాలుష్యం మరీ పెరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. వీలైనంత వరకు పొగ తక్కువగా వచ్చే పద్ధతులను పాటించాలని కోరింది. కేవలం నివాస అవసరాలకు మాత్రమే ఈ అనుమతి ఉంటుంది. బహిరంగంగా పెద్ద ఎత్తున కాల్చడంపై ఆంక్షలు కొనసాగుతాయి. కేంద్రం నిర్ణయం పట్ల ఢిల్లీలోని మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం, పైగా కొరత ఉండటంతో క్టటెల పొయ్యిలు ఇప్పుడు పెద్ద ఊరటనిస్తాయని భావిస్తున్నారు.

# గ్రీన్‌కార్డు కోసం డ్రామా.. 11 మంది ఇండియన్స్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. అమెరికాలో నేరాలకు బాధితులై, విచారణకు సహకరిస్తే 'యూ నాన్ ఇమ్మిగ్రెంట్ స్టేటస్' (యూ వీసా) లభిస్తుంది. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ వీరు ఈ నాటకానికి తెరలేపినట్లు ఫెడరల్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతులు పూజలు

(మొదటి పేజీ తరువాయి)

మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిటలాడుతోంది.


# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

# హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

## - ఆలయంలో ఉగాది ఉత్సవాలకు ఆహ్వానం



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 14 :**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం అన్నారు.

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఆకట్టుకున్న రోబో సైన్స్ కార్నివల్



**తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి14:** వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రోబో సైన్స్ కార్నివాల్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఉషా,, పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ... రోబో సైన్స్ కార్నివాల్ అనేది విద్యార్థులలో సృజనాత్మకత విద్య మరియు రోబోటిక్స్ పట్ల ఆసక్తిని కలిగించడంతో పాటు రోబోటిక్స్ విద్యను కూడా అందిస్తుందని అన్నారు. ఈ విధానంతో విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానం మరియు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ఎంతో ఉత్సాహపరిచారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ సైన్స్ ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మరియు సందర్శకులు ప్రశంసలు కురిపించారు.

## నర్సరీ పరిశీలన



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 14:** 99రోజుల కార్యాచరణ లో భాగంగా నర్సరీపనులను పర్యవేక్షించిన మండల పర్యవేక్షణ అధికారి ఎండీ రావూఫ్ అలీ ,గర్దాస్ విక్రమ్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రసూల్ , ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, ఎండీ అమినోదిన్ ,గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‘ ప్రారంభోత్సవం నేడే శుభ ముహూర్తం!

### - నేడే గ్రాండ్ ఓపెనింగ్: అత్యాధునిక వసతులతో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సిద్ధం




**తొలి అక్షరం/మాడుగులపల్లి/మార్చి 14:** మాడుగులపల్లి మండల పరిధి గల కుక్కడం గ్రామంలో స్థానిక ప్రజలకు శుభకార్యాల కోసం ఒక అద్భుతమైన వేదిక అందుబాటులోకి వచ్చింది. అత్యాధునిక వసతులు, విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో నిర్మించిన ‘శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‘ నేడు ఉదయం పది గంటల సమయానికి అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. అందరూ ఆహ్వానితులే...


## నర్సరీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా- శ్రావణ్ గౌడ్

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నర్సరీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్, ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ మంగిశెట్టి శ్రీను, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, సోల్లెటి సితారాములు ,మేకల అశోక్ మార్తా నర్సయ్య, నాద్దునూరి అశోక్,గోగు కుమారస్వామి, కొమ్ము వేణు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# వేద మంత్రాల సాక్షిగా.. వీణనానిల ‘పరిణయ’ వేడుక!

- శ్రీ అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం
- నూతన దంపతులకు ‘తొలి అక్షరం’ ప్రతినిధి తాడూరి సంపత్ రాణి ఆత్మీయ ఆశీస్సులు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 14:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం శనివారం ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. వీణనానిల వివాహ మహోత్సవం అత్యంత వైభోపేతంగా, కనులపండువగా జరిగింది. మంగళవాయిద్యాల సమ్మేళనం, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ జంట నూతన జీవితంలోకి అడుగుపెట్టింది. బంధుమిత్రుల కోలాహలంతో ఆలయ ప్రాంగణమంతా ఒక గొప్ప పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.శ్రీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో, శాస్త్రోక్తంగా జరిగిన ఈ వేడుకలో వధూవరులు ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, ఏడడుగులు వేసి నూతన వైవాహిక బంధాన్ని ప్రారంభించారు. ఈ శుభకార్యానికి తరలివచ్చిన అతిథులు, ఆత్మీయులు వధూవరులపై అక్షింతలు వేసి వారి దాంపత్యం కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు.**ప్రేమ, నమ్మకమే దాంపత్యానికి పునాది: తాడూరి సంపత్ రాణి** ఈ వివాహ వేడుకలో ‘తొలి అక్షరం’ రిపోర్టర్ తాడూరి సంపత్ రాణి పాల్గొని నూతన దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “దాంపత్య జీవితం అనేది పరస్పర ప్రేమ, గౌరవం మరియు అచంచలమైన నమ్మకం అనే మూడు బలమైన స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. వీణనానిలు తమ జీవిత ప్రయాణంలో ఒకరికొకరు తోడుగా నిలిచి, కష్టసుఖాలను పంచుకుంటూ సమాజంలో ఒక ఆదర్శవంతమైన జంటగా ఎదగాలి“ అని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వివాహ వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. విందు వినోదాల నడుమ జరిగిన ఈ వేడుక ప్రతి ఒక్కరి హృదయాలను ఆనందంతో నింపింది.**మీ వార్తకు మరింత మెరుగులు దిద్దడానికి కొన్ని చిట్కాలు: హైలైట్ బాక్స్:** వార్త పక్కన ఒక చిన్న బాక్స్‌లో “నూతన దంపతులకు బంధుమిత్రుల శుభాకాంక్షల వెల్లువ“ అని రాస్తే బాగుంటుంది.

# ఆదర్శ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ లోని ఆదర్శ విద్యాసంస్థలో ఆనందోత్సాహాల మధ్య వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది.విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలు, సాంప్రదాయ కళాప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై పిల్లల ప్రతిభను అభినందించారు.ఈ సందర్భంగా ప్రధాన అతిథులు మాట్లాడుతూడ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్న,డైరెక్టర్స్ శ్రీపాల్ రెడ్డి శివ నాగేశ్వరరావు శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలా ఉత్సాహభరితంగా సాగిన ఆదర్శ స్కూల్ వార్షికోత్సవం విద్యార్థులకు మరపురాని జ్ఞాపకాలను అందించిందని ఆదర్శ స్కూల్ విద్యార్థులు గత సంవత్సరం జే ఈ ఈ మెయిన్స్ లో కార్పొరేట్ స్థాయినే తలదన్నేలాగా ప్రతిభ చూపించారు.ఆదర్శ హై స్కూల్ 89.9 అర్హత సాధించారని అన్నారు.నీట్ లో ఆల్ ఇండియా మూడో ర్యాంకు రెడ్డి మల్ల శ్రీశాంత్ ఆల్ ఇండియా ఎయిమ్స్ లో సీటు సాధించడం జరిగిందని అన్నారు. ఇది మా విద్యాసంస్థకు ఎంతో గర్వకారణం అని చెప్పారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు








**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 14:** రామన్నపేట మండల వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు వారి వారి పరీక్షా కేంద్రాల్లో హాజరై జీవితంలో మొట్టమొదటిసారిగా బోర్డు పరీక్ష రాసినారు. లోకల్ అధికారులు రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు ఎంఈఓ గవ్వ.జ్యోతి ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి పరీక్ష కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. గర్ల్స్ హై స్కూల్ పరీక్ష కేంద్రం నందు 117 మంది విద్యార్థులు హాజరు అయినారు బాయ్స్ హై స్కూల్ పరీక్ష కేంద్రం నందు 105 మంది విద్యార్థులు హాజరు అయినారు మదర్ తెరిసా హై స్కూల్ నందు 160 మంది విద్యార్థులు హాజరైనారు మండల వ్యాప్తంగా మొత్తం 382 మంది విద్యార్థులు హాజరు అయినారు . పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు పత్రికా ప్రకటనలో తెలిపినారు

# వరంగల్ విద్యా రంగంలో తల మాణికం తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల


- “పల్స్26” అన్యువల్ డే మరోసారి ఉత్సాహం నింపింది






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ విద్యా రంగంలో మరోసారి ఉత్సాహం నింపింది తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల హనుమకొండ జిల్లా ఖాజీపేట మండలంలోని సోమిడి గ్రామంలో తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా నిర్వహించిన “పల్స్26” అన్యువల్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది.క్యాంపస్ మొత్తం రంగు రంగుల అలంకరణలతో కళకళలాడగాడవిద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,టెక్నికల్ ఈవెంట్స్,గేమ్స్‌తో తమ ప్రతిభను ప్రదర్శించారు. డ్యాన్స్, సింగింగ్, స్కిట్స్,టెక్నికల్ ప్రెజెంటేషన్స్ వంటి విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి ప్రశాంత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కళాశాల యాజమాన్యం, చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ వంశీతో అధ్యాపకులు ముఖ్య అతిథిని శాలువా కప్పి బొకే ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.డైరెక్టర్ వంశీ మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.పల్స్26 కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపడమే కాకుండాడవారి సృజనాత్మకతకు వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈరోజు మా కాలేజీ పల్స్ 26 అన్యువల్ డే జరుపుకున్నామని అన్నారు. అన్ని విభాగాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆనందం వ్యక్తం చేశారు.కాజీపేట ఏసిపి పాల్గొని యువతకు పై చదువులు చదువుతూ సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా నిష్ణాతులు అవ్వాలని మంచి నడవడికతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. స్వరాగ్ కీర్తన్ పాటలతో కాలేజ్ మొత్తం అలరించారని పేర్కొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ ఇటీవల ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన పాటలతో ప్రేక్షకుల మన్ననలు పొందిన శ్యామ్ ఇటీవల జాతీయ సినీ గేయ రచయితగా అవార్డు కూడా తీసుకున్నాడు వరంగల్ వాసి అయిన కాసర్ల నా చిన్నతనం నుండి అమ్మ దగ్గరనే ఎక్కువ టైం గడిపే వాడినని మా మిత్రుడు గందె నవీన్ మళ్లీ ఎన్నో పనులు ఉన్నప్పటికీ అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈ రోజు నన్ను తీసుకు వచ్చారని ఈ సందర్భంగా కాసర్ల శ్యామ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త తోనుపునూరి వీరన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించారు

# నీటిని పొదుపు చేయాలి



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 14:** వేసవి దృశ్య మంచినీటినీ వృధా చేయకుండా, సాగు, తాగు నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈఈ బొడ్డు సురేందర్ రావు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ వాన కాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం మూలంగా భూగర్భ జలాలు అమాంతం పెరిగిపోయిందని, ఆ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాగు సాగునీటిని పొదుపుగా వాడుకొని పక్షంలో భూగర్భ జలం పెరిగిన స్థాయిలోనే అడుగంటే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటున్నట్లు వార్తాపత్రికల్లో వార్తా కథనాలు వస్తున్నాయని అన్నారు. నల్లాల ద్వారా వచ్చే నీటిని వృధా చేయరాదని, నల్ల నీటిని పట్టుకున్న తర్వాత మిగతా నీటిని వృధాగా మురికి కాలువల్లోకి వదిలేయకుండా నల్లను బందు చేయాలని ఆయన సూచించారు. రైతులు అదేపనిగా మోటర్ ఆన్ చేసి నీటిని వృధా చేయరాదని, పంటలకు సరిపోయిన తర్వాత మోటార్ విధిగా బంద్ చేయాలని ఆయన సూచించారు. మంచినీరు కలుషితమైతే ఆరోగ్యం దెబ్బతింటుందని, నీటిని సురక్షితంగా ఉంచాలని, సురక్షిత నీటిని సేవించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ వేసవికాలంలో ఎండలు తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించినందున తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ఆయన తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

- మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయపురం విక్రమ్ –వర్షిత ల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండ మాజీ సర్పంచ్ సొంటి రెడ్డి యమున రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ వార్డ్ సభ్యులు పోలిశెట్టి బానుప్రకాష్,కూతురు చి : ప్రజ్వ సారి ఫంక్షన్ కీ హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నెక్కొండ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రెడ్డి, నెక్కొండ గ్రామ పంచాయతీ సెక్రెటరీ దయ్యాలా సదానందం,ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, వార్డ్ సభ్యులు రామరాపు శిరీష -రాము, మౌటం మౌనిక -కృష్ణశీ రాజు, చల్లా విష్ణు రెడ్డి,జెండా రవి యాట శ్రావణి -వినీత్ మాజీ వార్డ్ సభ్యులు మెరుగు స్వప్న, శ్రీలత శ్రీనాద్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

### - చైర్మన్ హరీష్ రెడ్డి, సర్పంచ్ హరిప్రసాద్




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ వాస్తవ్యులు రాచకొండ మాదవి -వెంకన్న చారి ల పుత్రిక తేజస్వి -దర్మేంద్ర చారి ల వివాహ వేడుకకీ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సూరిపల్లి మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ బరావత్ సూర్య



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పిట్టకల్బోడు తండా గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నర్సరీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య , గ్రామ కార్య దర్శిసాంబరాజు,గ్రామపంచాయతీసిబ్బందిపాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నకొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత- బద్రునాయక్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయపురం విక్రమ్ -వర్షిత గార్ల వివాహ వేడుకకీ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన చిన్న కోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత -బద్రునాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, మరియు చింతల సతీష్,నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**రూ.2.14 కోట్ల అంతర్గత రోడ్లు,బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందువరుసలో నిలుపుతాం - ఎమ్మెల్యే నాయిని**

**ఇంజనీర్స్ కాలనీలోని బాపూజీ పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటు**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలను చూసి తప్పించుకునే పరిస్థితి లేదని,సమస్య ఉన్న ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పర్యటించి పరిష్కారం చూపడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.శనివారం నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.61వ డివిజన్‌లో రూ.13 లక్షలతో సిద్ధార్థ నగర్ కమ్యూనిటీ హాల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణం,డాక్టర్స్ కాలనీలో రూ.65 లక్షలతో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణం,మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.అలాగే 57వ డివిజన్‌లో అశోక కాలనీ,గోకుల్ నగర్ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం,ఇంజనీర్స్ కాలనీ,ఎస్ పి ఆర్ పాఠశాల ఆవరణలో బ్రిడ్జి నిర్మాణ పనులకు కలిపి మొత్తం రూ.2.14 కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే,ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు ఇవ్వబోమని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే వరద సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని చెప్పారు.మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి సుమారు రూ.500 కోట్లతో పైపులైన్ల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు.గతంలో నిర్మించిన పాత నీటి ట్యాంకులను తొలగించి ఆధునిక సౌకర్యాలతో కొత్త ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి రోజు ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అవుతాయని,అభివృద్ధిలో ఎటువంటి బేధాలు ఉండవని స్పష్టం చేశారు.కాలనీల్లో ఉన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి ఎ బి సి కేటగిరీలుగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఏ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నా అభివృద్ధి పనులను ఆపే ప్రశ్నే లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, ఇంజనీర్స్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు,ప్రజలు,బాపూజీ స్కూల్ ప్రిన్సిపల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





# సమీక్షా సమావేశం

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 14:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనలమేరకు రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌లో ఈనెల మార్చి శనివారం రోజున తేది 28-03-2026 న నిర్వహించబడనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సమన్వయ సమావేశం గౌరవప్రదంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి వి. మాధవి లత, మండల న్యాయ సేవా సమితి, రామన్నపేట చైర్‌పర్సన్ సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, రెండవ తరగతి మేజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట న్యాయమూర్తి డి. సత్తయ్య పాల్గొన్నారు.అదేవిధంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏ పి పి నిజాముద్దీన్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. శ్రవణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఎ. మజీద్, బార్ సభ్యులు, అలాగే ప్యానల్ అడ్వకేట్లు ఎం. వెంకట్ రెడ్డి, బి. డేవిడ్ సమావేశంలో పాల్గొన్నారు.పోలీస్ విభాగం నుంచి సర్కిల్



ఇన్‌స్పెక్టర్ రామన్నపేట ఎన్. వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోత్కూర్ సి. వెంకటేశ్వర్లు, వలిగొండ సబ్ ఇన్‌స్పెక్టర్ వి. యుగేందర్, అడ్డగూడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకట్ రెడ్డి, రామన్నపేట ఏఎస్ఐ సురేందర్, అలాగే ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామన్నపేట శివకృష్ణ కూడా హాజరయ్యారు.ఈ సమావేశంలో 28-03-2026 న నిర్వహించబడనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే విధానాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం పూర్తి సహకారం అందచేయాలని, పోలీసు వారు ముందస్తుగా లోక్ అదాలత్ నోటీసులను రాజీకి ఆమోదయోగ్యమగు కేసులలోని కక్షిదారులకు అందచేయాలని, రామన్నపేట కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల గ్రామములోని ప్రజలకు ఈ లోక్ అదాలత్ నిర్వహణ సమాచారం అందచేసేటట్లుగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపి, కోర్టు ప్రాంగణములో ప్రతీ రోజు ప్రి సిట్టింగ్స్ జాతీయ లోక్ అదాలత్ వరకు నిర్వహించబడుతా యని ఈ అవకాశం కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా తగిన ప్రచారం చేయాలని పోలీసువారికి సూచనలు అందచేసారు.

# అందరూ బాగుండాలి... ఐకమత్యంగా కలిసి ఉండాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**హాజీ సయ్యద్ హుస్సేన్ మసీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు హాజరైన మున్సిపల్ చైర్మన్, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మైనార్టీ పెద్దలు, స్థానిక నేతలు**

**భారీగా హాజరైన మైనార్టీ సోదరులు, పార్టీల నేతలు నియోజకవర్గం ప్రజలు చల్లగా ఉండాలి : సీనియర్ మైనార్టీ నేత సయ్యద్ ఇబ్రహీం**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి14:** కులమతాలకు అతీతంగా అందరూ బాగుండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో సోదరభావంతో కలిసి మెలిసి ఉండటమే సమాజానికి మంచిది అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని హాజీ సయ్యద్ హుస్సేన్ మసీద్‌లో మైనార్టీ నేత సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘనమైన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్రతకు, క్రమశిక్షణ కు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. రంజాన్ వేడుకలు అంటేనే ఐక్యమత్యానికి ప్రతీక అని, అందరూ కలిసి విందులో పాల్గొనడం వల్ల మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెరుగుతా



యన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం మతసామరస్యానికి పెట్టింది పేరు అని, ఇక్కడి ప్రజలు ఎల్లప్పుడూ అన్నదమ్ముల్లా కలిసి ఉండటం గర్వకారణం అని ఆయన కొనియాడారు. అనంతరం మైనార్టీ సోదరులతో కలిసి ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలి** సీనియర్ మైనార్టీ నేత సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాల తో చల్లగా ఉండాలని దువా చేశామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందిస్తూ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల నుండి



మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో తరలిరావడంతో మసీదు ప్రాంగణం కోలాహలంగా మారింది. మసీదు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను,ఇతర ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నేత జమ్రుద్ ఖాన్, మాజీ మైనార్టీ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్య సాదిక్, హిమామ్ ముఫ్తీ హాఫిజ్ మోహ్మద్ అస్లామ్, అల్తాఫ్ హుస్సేన్, అబ్దుల్ రబ్బాని, జాకీర్ హుస్సేన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, పార్టీల ముఖ్య నేతలు, మైనార్టీ విభాగం పెద్దలు పాల్గొన్నారు.

## అస్వస్థతతో చికిత్స పొందుతున్న సిపిఎం కార్యకర్తను పరామర్శించిన పార్టీ నాయకులు

**తొలి అక్షరం / పినపాక, మార్చి 14:** పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ శివారు ఎర్రగుంట కాలనీకి చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న పార్టీ నాయకులు పరామర్శించారు. జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్




నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శివర్గ సభ్యులు మడివి రమేష్, కల్తి వెంకటేశ్వర్లు, గ్రామశాఖ కార్యదర్శి బాడి శ చందు తదితరులు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు.

# రంజాన్ కిట్స్ (రంజాన్ తోఫా) పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని..





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న "రంజాన్ తోఫా" కిట్స్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట 63 వ డివిజన్ పరిధిలోని జామ మస్జిద్,హనుమకొండ 53వ డివిజన్ పరిధిలోని నయిం నగర్ మస్జీద్ ఏ నూర్ మస్జిద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్స్ అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1700 మంది లబ్ధిదారులకు ఈ కిట్స్ అందనున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. రంజన్ మాసంలో నియోజకవర్గంలో 7 ప్రధాన మస్జిద్ లకు 1 లక్ష చొప్పున 7 లక్షలను మంజూరు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మత పెద్దలు,పార్టీ నాయకులు,అధికారులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# దాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట(గణేష్ నగర్‌లో) వేస్తున్న చెత్తను తొలగించాలి: సిపిఎం డిమాండ్



**తొలి అక్షరం :వలిగొండ, మార్చ్ 14:** దాసిరెడ్డిగూడెం రోడ్డు వెంట వలిగొండ ఒకటో వార్డు గణేష్ నగర్ చివర్లో వేస్తున్న చెత్తను వెంటనే తొలగించాలని చెత్తను వేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజున దాసిరెడ్డిగూడెం రోడ్డులో వేస్తున్న చెత్త వల్ల డంపింగ్ యార్డ్ గా మారిన ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ ఒకటో వార్డు చివర్లో గణేష్ నగర్ కాలనీ నుండి దాసిరెడ్డిగూడెం వెళ్లే మెయిన్ రోడ్డు వెంట చెత్తను వేయడం వల్ల కోతులు కుక్కలు ఆ ప్రాంతంలో సంచరిస్తూ అటువైపు దాసిరెడ్డిగూడెం,రేపాక, కంచనపల్లి కి వెళ్లే ప్రయాణికులను ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మరోవైపు దుర్గంధమైన వాసన తో వారు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్తను తొలగించి చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం దాసిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి,పాలోజు శంకరాచారి, దాసి రెడ్డి గూడెం గ్రామస్తులు అప్పిడి వెంకట్ రెడ్డి, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత పెళ్లి కానుక



**తొలి అక్షరం/వలిగొండ మార్చ్ 14:** మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బోయ శారద, స్వామి కుమార్తె అనూష వివాహం ఎమ్ ఎం.ఎస్ ఫంక్షన్ హాల్లో శనివారం జరగగా ఆడపడుచు కట్నం గా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన నగదును ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకి వివాహ వేడుకలో అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

# పసునూటి వారి వివాహ వేడుకకు హాజరైన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్



**తొలి అక్షరం / నెక్కొండ మార్చి 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పసునూటి భాగ్యలక్ష్మి- రామ్మూర్తి ల పుత్రిక పసునూటి చరిత- వెంకట్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్త పెళ్లి పురుషోత్తమారావు, మాలోతు దేవేందర్ నాయక్ చీదర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

- ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 14:** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గస్థాయి సమావేశం మార్చి 22 న నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఆరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఏం చేయాలని కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందని ఆరు మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు ఏ ఏ సమస్యలు ఉన్నాయో చర్చించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరై రాబోయే రోజుల్లో కార్యాచరణకు ఏ ఏ అంశాలపై ముందుకు సాగాలని సూచిస్తే మంచిదని ఆయన కోరారు. గ్రామీణ వైద్యులందరూ సంఘాలకు అతీతంగా సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాల కైనా సిద్ధం కావాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూటీ జ్యూస్ అందజేసిన పినపాక యూత్ సభ్యులు




**తొలి అక్షరం/పినపాక, మార్చి 14:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పినపాక యూత్ సభ్యులు ఫ్రూటీ జ్యూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 350 మంది విద్యార్థులకు జ్యూస్ పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాస్తూ అలసట, దప్పిక లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోతోగూడెం సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, కోడి రెక్కల సాయికుమార్, సోంపల్లి కుమారస్వామి, రెబ్బల పురుషోత్తం, మొగిలి ఉపేందర్, వీర మోహన్, సతీష్, సంతోష్, ప్రసాద్, రాజమళ్ళ సాంబశివరావు, , చిట్టి మల్ల సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు

# బీసీలు ఏకం కావాలి.. పిల్లలు మంచి మార్గంలో నడవాలి..

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ర్యాగ అరుణ్ కుమార్..
- షాద్ నగర్ బీసీ సేన కార్యాలయాన్ని సందర్శించిన నేత ర్యాగ అరుణ్ కుమార్..
- పదవ తరగతి విద్యార్థులకు ఆశీస్సులు..



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి14:** బీసీలు అంతా ఏకం కావాలి.. పిల్లలు మంచి మార్గంలో నడవాలి.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. అంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ర్యాగ అరుణ్ కుమార్ కోరారు. షాద్ నగర్ పట్టణంలోని బీసీ జనసేన కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువకులు మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైతే కళాశాలలో తగినన్ని సీట్లు ఇప్పించే ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో వెళ్లాలని తెలియజేశారు. 10వ తరగతి రాసి విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ బీసీ జనసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప, జిల్లా అధికారప్రతినిధి స్రవంతి రాజ్, జిల్లా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేష్, షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీద రమేష్, బీసీ జాతీయ జనసేన మహిళ సీనియర్ నాయకురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు సౌజన్య, పట్టణ సీనియర్ నాయకురాలు మమత, ఏలూరు వసంత, మొగులేటి నరసింహులు, శివ ముదిరాజ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రెస్‌కోడ్ పంపిణీ



**తొలి అక్షరం :వలిగొండ, మార్చ్ 14:** గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రెస్ కోడ్‌ను 4వ వార్డు సభ్యుడు లిసిరికొండ పవన్ కుమార్‌లి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ యాదమ్మ& ఆంజనేయులు ఉపసర్పంచ్ కుసంగి రాములు గారు అలాగే వార్డు సభ్యులు సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించే ందుకు డ్రెస్ కోడ్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు..

# పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి: డా : ఉజ్వల




**తొలి అక్షరం/పినపాక, మార్చి 14:** పశువులను గాలి కుంటు (ఎఫ్ఎండీ) వ్యాధి నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వెటర్నరీ వైద్యురాలు డాక్టర్: ఉజ్వల తెలిపారు. శనివారం పినపాక మండలం ఇ బయ్యారం గ్రామంలో నిర్వహిస్తున్న గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పశువుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెందితే పశువులకు తీవ్ర నష్టం కలుగుతుందని, పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందని చెప్పారు. అందువల్ల ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాదయాత్ర కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**తొలి అక్షరం/గంగాధర మార్చ్ 14:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్ర అంజన్న ఆశీర్వాద యాత్రలో ఎండను లెక్క చేయకుండా బండి సంజయ్ తో కలిసి అడుగులేస్తున్న కాషాయ సైన్యం. పాదయాత్రలో అడుగడుగునా మంచినీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచిన స్వచ్ఛంద సంస్థలు, బీజేపీ శ్రేణులు. గంగాధర లో మండల ఆర్యవైశ్య సోదరులందరూ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేసినారు. భక్తి పారవశ్యంతో జై హనుమాన్...జై శ్రీరాం అంటూ ముందుకు సాగుతున్న "అంజన్న ఆశీర్వాద యాత్రఆద్యంతం ఆధ్యాత్మిక యాత్రను తలపిస్తూ కాషాయ జెండాలతో రెపరెపలాడుతున్న అంజన్న ఆశీర్వాద యాత్ర రాజకీయాలతో సంబంధం లేకుండా పూర్తి భక్తి పాటలు, ఆధ్యాత్మిక వాతావరణంలోనే కొనసాగుతున్న బండి సంజయ్ పాదయాత్ర.

# కాంగ్రెస్‌లో చేరిన జంగపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్...

**తొలి అక్షరం/గన్నేరువరం,మార్చి14:** గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామ సర్పంచ్ తాడూరి కరుణశ్రీ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మహంకాళి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వారితోపాటు వార్డు సభ్యులు ఇరుమాండ్ల ఎల్లేష్ , అలువాల ప్రదీప్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరే విధంగా చూడాలని ఆయన కోరారు. గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు అలువాల కోటి, నందికొండ తిరుపతిరెడ్డి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పేద కుటుంబాల్లో పెళ్లి వెలుగులు..

- కళ్యాణ లక్ష్మి'తో కొండంత అండ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- 160 మంది లబ్ధిదారులకు రూ. 1.60 కోట్ల చెక్కులు అందజేత
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి14:** ఆడబిడ్డ పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదు.. కన్నవారి కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్, చౌదరిగూడ, కొందుర్గు తదితర మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మొత్తం 160 మంది లబ్ధిదారులకు రూ. 1,60,18,560 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అందులో షాద్‌నగర్ మున్సిపాలిటీ లోని 20 మంది లబ్ధిదారులకు రూ. 20,22,320 విలువైన చెక్కులు, కొందుర్గ్, చౌదరిగూడెం, ఫరూఖ్ నగర్ మండలాలకు సంబందించిన 140 మంది లబ్ధిదారులకు భారీ ఎత్తున చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా, అర్హులైన ప్రతి పేదవాడికి అందాలన్నారు. "పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు సజావుగా సాగాలని ముఖ్యమంత్రి ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, ఆ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక గొప్ప భరోసా అని పేర్కొన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న వెంటనే త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు కొప్పునూరి ప్రవీణ్, శ్రావణి, మురళీమోహన్, పెంటయ్య, బచ్చలి నరేష్, దిలీప్, నేతలు మాధవులు యాదవ్, జయప్రకాష్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు పెళ్లికి కాంగ్రెస్ ఆశీస్సులు..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- లింగారెడ్డి గూడా గ్రామంలో ఐదు మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 14:** పేదింటి ఆడపడుచుల పెళ్ళికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహం ప్రస్తుత తరుణంలో అత్యంత ఖరీదైనదిగా మారిందని, ఈ నేపథ్యంలోనే పేద మహిళలకు అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ గ్రామ సర్పంచ్ ఎంపీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, సాయిరాం, రంగంపల్లి రమేష్ గౌడ్, ఎర్రోళ్ల జంగయ్య, ఫకీర్ భాష, అరుణ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఖదీర్, బక్కని చిన్న, నరసింహా, ఒక్కని శివ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులు అప్పన్న గారి శోభ, ఎర్రోళ్ల చంద్రకళ, బక్కని అరుణ, అత్యం మాధవి, బొగురాం యాదమ్మ ఈ చెక్కులను అందుకున్నారు.

# రమ్యరాకేష్ వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా సమ్మయ్య గౌడ్

- పుప్పాల వెంకన్న కుమార్తె రమ్య, రాకేష్‌ల పెళ్లి అట్టహాసంగా
- మాలమహానాడు నేతలు పిల్లి సుధాకర్, మన్నే బాబురావు ఆశీర్వాదం
- ప్రముఖుల రాకతో కళకళలాడిన ఇనుగుర్తి మండల కేంద్రం



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 14:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని పుప్పాల పద్మా వెంకన్న (108 వెంకన్న) దంపతుల కుమార్తె రమ్య మరియు రాకేష్ ల వివాహ వేడుక శనివారం అత్యంత అట్టహాసంగా, వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు రమ్యరాకేష్ దంపతులను ఆశీర్వదించారు. అలాగే మాలమహానాడు జాతీయ కార్యదర్శి మన్నే బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాల్గొని రమ్యరాకేష్ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, పిల్లా పాపలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద బాబురావు, మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పాల్గొన్నారు. వారితో పాటు అద్దంకి యువసేన గార ఉపేందర్, మానుకోట జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్, పప్పుల వెంకన్న (టీచర్), పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎనమాల రాకేష్, కారం ప్రశాంత్, అనపర్తి నాగేష్, ఎల్ఐసీ ఉప్పలయ్య, ఏఎన్ఎం కవిత, పలుస రాకేష్ గౌడ్ తదితరులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు, గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ వివాహ వేడుక ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వచ్చిన అతిథులందరినీ 108 వెంకన్న కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

# కోరమోని నీరజ్ పటేల్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపన






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి14:** షాద్ నగర్ ప్రాంతంలో సామాజిక సేవలను విస్తరించేం దుకు కోరమోని నీరజ్ పటేల్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అనే సేవా సంస్థను స్థాపిం చినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫౌండర్ & చైర్మన్ హరి భూషణ్ పటేల్ తెలిపారు. ఈ ట్రస్ట్ 2026 సంవత్సరంలో స్థాపించబ డగా, రిజిస్ట్రేషన్ నంబర్: 11/2026తో అధికారికంగా నమోదు చేయబడింది. ఈ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సేవలు, పేదలకు సహాయం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విస్తృతంగా సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పిల్లల సంక్షేమం, వృద్ధులు మరియు దివ్యాంగులకు సహాయం, విపత్తు సహాయక కార్యక్రమాలు, మహిళలు మరియు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలో పెరుగుతున్న మద్యం మరియు ఇతర వ్యసనాల నిర్మూలనపై అవగాహన కార్యక్ర మాలు, అదేవిధంగా సామాజిక- ఆధ్యా త్మిక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ యొక్క ఫౌండర్ మరియు చైర్మన్ - హరి భూషణ్ పటేల్, మేనేజింగ్ ట్రస్టీ కోరమోని భాగ్యలక్ష్మి, ట్రస్టీ ఇలిటం తోరణగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆర్మీలో సేవలు అందించి పదవీ విరమణ పొందిన హరి భూషణ్ పటేల్ కుటుంబంలో జరిగిన దుర్ఘటనతో ఈ ట్రస్ట్ ఆవిర్భవించింది. 16 ఏళ్ళ వారి కుమారుడు కోరమోని నీరజ్ పటేల్ 5 ఫిబ్రవరి 2025న అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆ బాధను సమాజ సేవగా మలచాలనే సంకల్పంతో, తన కుమారుని జ్ఞాపకార్థంగా ఈ ట్రస్ట్ను స్థాపించినట్లు హరి భూషణ్ పటేల్ మరియు భాగ్యలక్ష్మి దంపతులు తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా నిలబడే పెద్ద కొడుకులా ఈ ట్రస్ట్ పనిచేస్తుంది. సమాజంలోని ప్రతి ఒక్కరికి అవసరమైన సమయంలో సహాయం అందించడం మా ప్రధాన లక్ష్యం అని వారు పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రజలఅందరూ ముందుకు వచ్చి సహకరించాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# నీలం మదన్న పుట్టినరోజు వేడుకలు

**ఎన్ ఎం ఆర్ టీమ్ సేవా పోరాటం**

**నీలం మదన్న పేరిట బడుగులకు బ్రెడ్-పాలు వితరణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి14:** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి ఎన్.ఎం.ఆర్. యువసేన శ్రీధర్ వర్మ ముదిరాజ్ ఆధ్వర్యంలో నీలం మదన్న (నీలం మధు ముదిరాజ్) పుట్టినరోజు సందర్భంగా శివ పార్వతి గణేశ కుమార ఆంజనేయ రుద్రాక్ష ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ టీమ్ నీలం మదన్న పేరిట పూజలు చేసి, అతని అభిమానం కొండంతా వ్యాపించాలని, ప్రజల గుండెల్లో నూరేళ్లు నిలిచిపోవాలని ఆకాంక్షించారు. శ్రీధర్ వర్మ మాట్లాడుతూ, నీలం మధు పేదలకు అన్నగా, తమ్ముడిగా, దైవంలా నిలిచిన వ్యక్తిగా పేరుపొందారని చెప్పారు. సేవా కార్యక్రమాలు పేదలకు బ్రెడ్, పాలు, ఆహారం, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఇటీవల పేదల పెళ్లికి అండగా నిలిచిన ఎన్.ఎం.ఆర్. టీమ్, ప్రజల సమస్యలపై పోరాడుతూ సేవను లక్ష్యంగా చేసుకుంది. ఢిల్లీలో ఉన్న నీలం మదన్నకు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, బడుగు బలహీన వర్గాలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఎన్.ఎం.ఆర్. యువసేన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రాంగారెడ్డి, శ్రీధర్ వర్మ ముదిరాజ్, చల్ల భరత్ ముదిరాజ్, మహేష్, అశోక్, కుమార్, మనోహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు సుంకరి మహేష్ ముదిరాజు, నారా బోయిన శ్రీనివాస్, కాషాబోయిన శేఖర్ రంజిత్ తదితరులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఇలాంటి సేవా కార్యక్రమాలతో సమాజంలో గుర్తింపు పొందుతోంది.



# ఊరుగొండలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరము..







**తొలి అక్షరం/హనుమకొండ : మార్చి 14 :** శ్రమదానం తోనే అభివృద్ధి సాధ్యం:- శ్రమదానంతో గ్రామాల అభి వృద్ధి చేసుకునే అవగాహన పెంపొందించుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. నేడు దామర మండలం ఊరుగొండ గ్రామంలో కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ వారు నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిర సమావేశం ప్రారంభమైనది. ఈ సమావేశము జిల్లా పరిషత్ హై స్కూల్ ఊరుగొండ నందు జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవాభావాన్ని కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీమతి రజిని లత మాట్లాడుతూ కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ వాలంటీర్లు ఊరుగొండ గ్రామాన్ని ఎంపిక చేసుకోవడం, ఏడు రోజులు సమాజంలో ఉన్న సమస్యలను అవగాహన చేసుకోవాలని తెలియజేశారు .ముఖ్య వక్తగా విచ్చేసిన మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ దోదపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో దాగివున్న సాంస్కృతిక ప్రతిభను ఎన్ఎస్ఎస్ వేదిక ద్వారా నిరూపించుకోవచ్చు అన్నారు .ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 , యూనిట్ 3 ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ బి సీతారాం మాట్లాడుతూ మార్చి13 నుండి మార్చి 19 వరకు తమ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరము నిర్వహిస్తుందని తెలిపారు. కళాశాల ×ూజ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ గ్రామానికి విచ్చేసిన వాలంటీర్లు మంచి సేవా భావం పెంపొందించుకొని సమాజానికి సేవ చేయాలన్నారు .అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ గణపతి ,గ్రామ ఉపసర్పంచ్ నంద్యాల శ్రావణ్ రెడ్డి ,వార్డు సభ్యులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.




# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం

భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006–07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు.

ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు.

పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# గంభీర్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్తుతం స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 వరల్డ్ కప్ 2026 వంటి రెండు భారీ ఐసీసీ టైటిళ్లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అతి తక్కువ కాలంలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు సాధించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ రికార్డు పుటల్లోకి ఎక్కారు. అయితే, టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ మాత్రం గంభీర్ అసలు సిసలు పరీక్ష ఇంకా ముందుందని అభిప్రాయపడ్డారు. సౌరవ్ గంగూలీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ వ్యూహాలకు 2027 వన్డే ప్రపంచకప్ అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఈ టోర్నీ సౌతాఫ్రికా వేదికగా జరగనుండటమే దీనికి ప్రధాన కారణం. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులు ఉపఖండపు జట్లకు అంత తేలికగా లొంగవు. పేస్, బౌన్స్‌కు అనుకూలించే ఆ పిచ్‌లపై టీమిండియాను ప్రపంచ విజేతగా నిలపడమే గంభీర్ నాయకత్వానికి అసలైన గీటురాయి అని గంగూలీ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జట్టు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే గంభీర్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనందరికీ గుర్తున్నట్లుగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాలతో ఫైనల్ చేరినా, దురదృష్టవశాత్తూ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఆ గాయం అభిమానుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉంది. ఆ లోటును 2027లో భర్తీ చేయాలని భారత్ పట్టుదలతో ఉంది. అంతేకాకుండా, 2027 ప్రపంచకప్ భారత దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఈ దిగ్గజాలకు ఘనమైన వీడ్కోలు పలకాలంటే ట్రోఫీ గెలవడం గంభీర్‌పై ఉన్న అదనపు ఒత్తిడి అని గంగూలీ విశ్లేషించారు. కేవలం వైట్ బాల్ క్రికెట్ మాత్రమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లోనూ గంభీర్ తన ముద్ర వేయాలని గంగూలీ సూచించారు. ముఖ్యంగా పిచ్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడేలా జట్టును సిద్ధం చేయాలని కోరారు. పిచ్ స్వభావాన్ని మెదడులో నుంచి తీసేసి, సహజసిద్ధమైన ఆట తీరుపై దృష్టి పెడితే టెస్టుల్లోనూ భారత్ అగ్రస్థానంలో ఉంటుందని సూచించారు. గంభీర్ ఒక అద్భుతమైన కోచ్ అని, ఆయనకు తగినంత సమయం ఇస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని గంగూలీ పూర్తి మద్దతు ప్రకటించారు.



# ఢిల్లీ జట్టును వీడిన కెవిన్ పీటర్సన్

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్ హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని



కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది. ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.

# సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు




పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ అయిన తీరుపై తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరంటే.. మరికొందరు కాదని వాదిస్తున్నారు. నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అఘా.. బ్యాటర్ ఆడిన బంతి తన బ్యాట్‌కు తగలడంతో బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు. కానీ బౌలర్ బంగ్లాదేశ్ కెప్టెన్ అయిన మెహ్‌దీ హసన్ మిరాజ్ బంతిని వికెట్లకు కొట్టి రనౌట్ చేశాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. మైదానం వీడుతూ తన గ్లోవ్స్, బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఈ చర్యను తప్పుబట్టిన ఐసీసీ.. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదుతో సల్మాన్ అఘా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చి ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. 'క్రికెట్ వస్తువలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతను హెల్మెట్, గ్లౌవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతని నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. కానీ తాజాగా అతను ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకుంటున్నాం. అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశం. బంగ్లాదేశ్ ఆటగాడు లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్ట ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. 24 నెలల వ్యవధిలో 4 డీమెరిట్ పాయింట్స్ వస్తే ఒక టెస్ట్ లేదా రెండు టీ20లు/ వన్డేలు ఆడకుండా నిషేధం విధిస్తారు.తన రనౌట్ నిబంధనల ప్రకారం సరైనదే అయినా.. క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని సల్మాన్ అలీ అఘా అభిప్రాయపడ్డాడు. తానైతే క్రీడాస్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడినని, పాకిస్థాన్ ఎప్పుడూ ఇలా చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోమని స్పష్టం చేశాడు. బంతి తన ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగలడంతోనే బౌలర్‌కు అందించాలనుకున్నాని, తనకు పరుగు తీసే ఉద్దేశం కూడా లేదని సల్మాన్ అఘా పేర్కొన్నాడు. మరోవైపు మెహ్‌దీ హసన్ మిరాజ్ తన చర్యను సమర్థించుకున్నాడు. ఆ సమయంలో తాను బంతిని మాత్రమే చూశానని తెలిపాడు. ఒకవేళ ఆ బంతిని తాను వదిలేసి ఉంటే సల్మాన్ అఘా కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడని పేర్కొన్నాడు. ఆ సమయంలో తన ఆలోచన ఇలానే ఉందన్నాడు.

# ఐపీఎల్ షెడ్యూల్‌లో కీలక మార్పు..!



బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి.



# ఆర్‌సీబీ కోసం స్వీడెన్ కంపెనీ భారీ ఆఫర్!

ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును కొనుగోలు చేసేందుకు స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గ్రూప్ తీవ్రంగా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీని కొనుగోలు చేసేందుకు రూ.18,520 కోట్లు చెల్లించేందుకు కూడా ఈ సంస్థ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ కొనుగోలుకు సంబంధించి బిడ్ల దాఖలుకు చివరి తేదీ మార్చి 16. ప్రస్తుతం ఆర్‌సీబీ ఫ్రాంచైజీకి.. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ మాతృ సంస్థ అయిన డయాజియో యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యజమానిగా ఉంది. నవంబర్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తన వాటాను అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. తమ ప్రధాన వ్యాపారంలో పెట్టుబడులు పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విక్రయంలో పురుషుల ఐపీఎల్ జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్లు రెండూ ఉన్నాయి. అప్పటి నుంచి దాదాపు తొమ్మిది నుంచి పంది మంది బిడ్డర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిలో సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనావాలా, మణిపాల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్, ఈక్యూటీ, లాన్సర్ క్యాపిటల్ సంస్థల వారు ఉన్నారు. మార్చి 31 నాటికి అమ్మకపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ క్రికెట్‌లో అత్యంత విలువైన ఆస్తుల్లో ఒకటిగా ఆర్‌సీబీ నిలవనుంది. 2008లో ఐపీఎల్ ఆరంభ సమయంలో యూబీ గ్రూప్ అధినేత విజయ్ మాల్యా బెంగళూరు ఫ్రాంచైజీని దక్కించుకున్నారు.

## 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు



పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

### పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




## నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా : విజయ్ సేతుపతి

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు.నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోదర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.

నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.




## 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ..



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్ లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ సింగిల్ ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్మూత్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్ కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది.





## రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

### ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

## దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

### అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

### రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

